
ఆంధ్రజ్యోతి
**
ANDHRAJYOTHY
సూర్యాపేట
5
ఆదివారం 14 ఏప్రిల్ 2024



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.158	230	262
సూర్యాపేట	రూ.130	230	260
నల్లగొండ	రూ.158	230	264

ఉష్ణోగ్రత గరిష్ఠం 39.0 । కనిష్ఠం 23.0

చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి లోక్‌సభకు ఉద్దండనేతలు ప్రాతినిధ్యం వహించారు. స్వాతంత్ర సమరయోధులు, కమ్యూనిస్టు ఉద్యమనేతలు, జాతీయోద్యమ ప్రతినిధులు, జాతీయనేతలు, తెలంగాణ ఉద్యమనేతలు జిల్లాలోని రెండు స్థానాల నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తొలుత నల్లగొండ, మిర్యాలగూడ లోక్‌సభ స్థానాలు ఉన్న ఉమ్మడి జిల్లాలో 2008 లోక్‌సభ స్థానాల పునర్విభజన తర్వాత నల్లగొండ, భువనగిరి స్థానాలు ఏర్పాటయ్యాయి. సరిహద్దులు మారడంతో రాజకీయ సమీకరణాల్లోనూ భారీగా మార్పులు వచ్చాయి. ఉభయ కమ్యూనిస్టు పార్టీలను ఆదరించిన ఉమ్మడి జిల్లా, ఆ పార్టీనేతలను గడ్డుకాలంలోనూ లోక్‌సభకు పంపి వాణిని వినిపించే అవకాశం కల్పించింది. జాతీయోద్యమం, తెలంగాణ సాయుధపోరాటం, తొలి, మలిదశ ఉద్యమాల్లో పాల్గొన్న నేతలను గెలిపించిన చరిత్ర జిల్లాకు దక్కింది. విద్యార్థి దశ నుంచి జాతీయస్థాయి నేతలుగా ఎదిగిన నేతలు పొరుగు జిల్లా వారైనప్పటికీ స్థానిక భేదం లేకుండా అక్కున చేర్చుకొని గెలిపించిన రికార్డు కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నమోదైంది.

– (ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ)



హస్తిన సభలో దిగ్గజ నేతలు



నల్లగొండ, మిర్యాలగూడ లోక్‌సభ స్థానాలు కొనసాగినంత కాలం కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు లోక్‌సభ సీట్లకు బలంగా పోటీపడ్డాయి. ఒక పర్యాయం కాంగ్రెస్ గెలిస్తే, మరో పర్యాయం కమ్యూనిస్టు అభ్యర్థులు గెలుపొందేవారు. నల్లగొండలో సీపీఐ, మిర్యాలగూడలో సీపీఎం కాంగ్రెస్‌ని ఢీకొట్టేవి. నల్లగొండ లోక్‌సభ నుంచి సీపీఐ దిగ్గజనేతలు రావినారాయణరెడ్డి, సుంకరి అచ్చాలు, దేవులపల్లి వెంకటేశ్వరరావు, బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్, సురవరం సుధాకర్‌రెడ్డి లోక్‌సభకు ఎన్నికయితే, మిర్యాలగూడ స్థానం నుంచి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుంచి లక్ష్మీదాస్, సీపీఎం నుంచి భీమిరెడ్డి నరసింహారెడ్డి (బీఎన్) విజయం సాధించారు. తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ నుంచి గెలుపొందిన ఉమ్మడి కమ్యూనిస్టు నేత రావినారాయణరెడ్డికి దేశవ్యాప్తంగా అత్యధిక మెజార్టీ రావడంతో గౌరవార్థం పార్లమెంట్ భవనాన్ని ఆయనతో ప్రధాని నెహ్రూ ప్రారంభింపచేయించారు. ఇది జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం. కమ్యూనిస్టు నేతల్లో బీఎన్‌రెడ్డి ఒక్కరే మూడు పర్యాయాలు గెలుపొందడంతో పాటు 14 ఏళ్లపాటు ఎంపీగా పనిచేశారు. ఉమ్మడి జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్యను దేశం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 1996 ఎన్నికల్లో ఫ్లోరోసిస్ బాధితులతో పాటు ఆ ఉద్యమానికి మద్దతు పలికినవారు భారీగా నామినేషన్లు వేయడంతో ఆ ఎన్నికల్లో 480 మంది బరిలో నిలిచారు. అంత తీవ్రంగా జరిగిన ఎన్నికల్లోనూ నల్లగొండ ఓటర్లు సీపీఐ నేత ధర్మభిక్షం గౌడ్‌ను గెలిపించడం కమ్యూనిస్టుల పట్టును దేశవ్యాప్తంగా చాటినట్టయింది. నల్లగొండ నుంచే గెలుపొందిన సీపీఐ దిగ్గజ నేత సురవరం సుధాకర్‌రెడ్డి ఆ పార్టీకి జాతీయకార్యదర్శిగానూ పనిచేశారు. మరోవైపు కాంగ్రెస్ నుంచి సైతం మహ్మద్ యూనిస్ సలీం, అబ్దుల్ లతీఫ్, దామోదర్‌రెడ్డి, చకిలం శ్రీనివాస్‌రావు, గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గోపు శౌరీరెడ్డి, బద్ధం నరసింహారెడ్డి (వాస్తుశిల్పి), సూదిని జైపాల్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వంటి ఉద్దండనేతలు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్ నుంచి గెలుపొందిన నేతల్లో సూదిని జైపాల్‌రెడ్డి పదేళ్ల యూపీఏ హయాంలో కేంద్రమంత్రిగానూ పనిచేశారు. తెలంగాణ తొలిదశ ఉద్యమ సమయంలో 1971లో వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ నుంచి తెలంగాణ ప్రజాసమితి అభ్యర్థి కంచర్ల రామకృష్ణారెడ్డి గెలుపొందారు. మలిదశ ఉద్యమంలో 2014లో భువనగిరి స్థానం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ బూరనర్సయ్యగౌడ్‌ని విజయం వరించింది. కమ్యూనిస్టు పార్టీలతో పొత్తులుండడంతో జిల్లాలో టీడీపీకి ఎంపీగా పోటీచేసే అవకాశాలు స్వల్పంగానే దక్కడంతో ఆ పార్టీకి ప్రాతినిధ్యమూ తక్కువే లభించింది. నల్లగొండ లోక్‌సభ సీటుకు 1984లో రఘుమారెడ్డి గెలుపొందితే, అదే స్థానంలో 1999లో గుత్తాసుఖేందర్‌రెడ్డి విజయం సాధించారు.

కోమటిరెడ్డి బ్రదర్స్‌కు దక్కిన అరుదైన అవకాశం

జిల్లాలో సోదరులు ఎంపీలుగా గెలుపొందిన చరిత్ర కోమటిరెడ్డి బ్రదర్స్‌కు దక్కింది. భువనగిరి లోక్‌సభ స్థానం ఏర్పాటైన తర్వాత మొదటగా 2009లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎంపీగా గెలిచారు. 2014లో ఆయన ఓటమిపాలవగా, 2019లో జరిగిన ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజయం సాధించి లోక్‌సభలో అడుగుపెట్టారు. ఇలా సోదరులిద్దరూ ఒకే పార్లమెంట్ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహించిన అరుదైన రికార్డు వీరికి సాధ్యమైంది.

పొరుగు జిల్లానేతలను ఆదరించిన నేల

పొరుగు జిల్లా మహబూబ్‌నగర్‌కు చెందిన జాతీయనేతలు ఎస్.జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డిని ఒకే సమయంలో రెండు లోక్‌సభ స్థానాల నుంచి గెలిపించి ఔదార్యం చాటిన నేలగా నల్లగొండకు గుర్తింపు దక్కింది. 1999,2004 ఎన్నికల్లో మిర్యాలగూడస్థానం నుంచి జైపాల్ రెడ్డి ఎన్నికైతే, 1998, 2004 ఎన్నికల్లో నల్లగొండ సీటునుంచి సురవరం సుధాకర్‌రెడ్డి గెలుపొందారు. 2004లో వీరిద్దరు చెరోస్థానం నుంచి గెలుపొంది లోక్‌సభలో అడుగుపెట్టారు. 2009లో మిర్యాలగూడ రద్దయ్యాక జైపాల్‌రెడ్డి చేవెళ్ల నుంచి గెలుపొందారు. ఆయన యూపీఏ ప్రభుత్వంలో మన్మోహన్‌సింగ్ కేబినెట్‌లో పదేళ్ల పాటు మంత్రిగా కొనసాగితే, సురవరం సుధాకర్‌రెడ్డి సీపీఐ జాతీయకార్యదర్శిగా కొనసాగారు.

ఉమ్మడి జిల్లాకు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన నేత గుత్తా

ప్రస్తుతం శాసనమండలి చైర్మన్‌గా కొనసాగుతున్న గుత్తా సుఖేందర్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా అరుదైన రికార్డు సాధించారు. మూడు పర్యాయాలు గెలుపొందిన ఆయన ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా 15ఏళ్ల పాటు ఎంపీగా కొనసాగారు. ఆయన ఒక్కరే ఇంతకాలం ఎంపీగా కొనసాగితే, సీపీఎం నేత బీఎన్‌రెడ్డి 14 ఏళ్లు కొనసాగారు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లాలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన రికార్డు కూడా ఈయనదే. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు ముందు ఉన్న నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గంలో జిల్లాలోని నల్లగొండ, మునుగోడు, రామన్నపేట, భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలుండేవి. ఈ నియోజకవర్గాలున్న నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి సుఖేందర్‌రెడ్డి 1999లో టీడీపీ నుంచి ఎంపీగా గెలుపొందారు. పునర్విభజన అనంతరం అందులోని నల్లగొండ మినహా ఉమ్మడి జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలు, వాటిలోని ప్రాంతాలు ప్రస్తుతం భువనగిరి లోక్‌సభ పరిధిలోకి వెళ్లాయి. పునర్విభజన తర్వాత నల్లగొండ లోక్‌సభ పరిధిలోకి నల్లగొండతో పాటు మిర్యాలగూడ నియోజకవర్గం రద్దవడంతో దానిపరిధిలోని దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట వచ్చాయి. పునర్విభజన అనంతర నల్లగొండ లోక్‌సభస్థానం నుంచి సుఖేందర్‌రెడ్డి 2009, 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. దీంతో మొత్తంగా ఉమ్మడి జిల్లాలోని నాలుగైదు మండలాల పరిధి మినహా మొత్తం ఉమ్మడి జిల్లాకు ఎంపీగా పనిచేసిన అరుదైన అవకాశం గుత్తాకు దక్కింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆయన బీఆర్ఎస్‌లో చేరి రైతుబంధు సమితి చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా, శాసనమండలి చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

ప్రతిష్ఠాత్మక పోరు
యువనేతలు, సీనియర్ల పోటీలతో ఆసక్తి

(ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ):లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ప్రతిష్ఠాత్మక పోరుకు తెరలేచింది. రెండు సీట్లనూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా బలమైన నేతలను బరిలోకి దింపడంతో ఆసక్తికర రాజకీయం కొనసాగుతోంది. రాజకీయ నేపథ్యం ఉన్న యువనేతలను కాంగ్రెస్ బరిలో దింపితే, గెలుపే లక్ష్యంగా సంప్రదాయ విధానాలను తోసిరాజని సామాజికవర్గాలు, బలమైన నేతలను బీజేపీ పోటీలో నిలిపింది. ఓడినచోటే గెలిచి నిరూపించాలనే సంకల్పంతో బీఆర్ఎస్ సైతం బలమైన నేతలకు టిక్కెట్లిచ్చింది. జాతీయ రికార్డులను బద్దలు కొట్టి, రెండు ఎంపీ సీట్లను అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరుతామని కాంగ్రెస్ నేతలు ప్రతినపూనితే, మొదటిసారి రెండుసీట్లు గెలిచి విశ్వనేత మోదీ బృందం లో భాగస్వాములవుతామని బీజేపీ నేతలు చెబుతున్నారు. జిల్లా నుంచే తమ పునర్వైభవం మొదలు పెడతామని, రెండు సీట్లు తామే గెలుస్తామని బీఆర్ఎస్ నేతలు సవాల్ చేస్తుండడంతో లోక్‌సభ సమరం వేడెక్కింది.



మరోవైపు భువనగిరి నుంచి బరిలో ఉన్న సీపీఎం సైతం చైతన్యవంతమైన జిల్లాలో పోరాటయోధులకు ప్రజలు పట్టంగడతారని ఆశిస్తోంది. పోటాపోటీ ఆరోపణలు, హామీలు, విమర్శలు, ప్రతివిమర్శలతో మూడు పార్టీలు ఇప్పటికే హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తుండగా, నామినేషన్ల పర్వం మొదలయితే ఇది మరింత పెరగనుంది.

పోటీలో హేమాహేమీలు

ఉమ్మడి జిల్లాలోని రెండు ఎంపీ సీట్లకూ ఈసారి బలమైన నేతలు బరిలో దిగారు. కాంగ్రెస్ నుంచి నల్లగొండలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి , భువనగిరి నుంచి పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పోటీలో ఉన్నారు. ఈ ఇద్దరు నేతలూ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేయడం ఇదే ప్రథమం. సీఎం రేవంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఈ అభ్యర్థుల గెలుపు బాధ్యత తల్లి భుజాన వేసుకోవడంతో బలమైన పోటీకి తెరలేచింది. బీఆర్ఎస్ నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డికి టికెట్ ఇవ్వగా ప్రత్యక్ష ఎన్నికలు ఆయనకు ఇది మొదటిసారి. ఆయనకు నల్లగొండ నియోజకవర్గంతో పాటు, హుజూర్‌నగర్, మునుగోడు ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పనిచేయడంతో రాజకీయంగా పట్టుంది. భువనగిరి నుంచి బరిలో ఉన్న క్యామ మల్లేశ్‌కు బలమైన సామాజికవర్గ నేపథ్యంతో పాటు, కాంగ్రెస్‌లో, బీఆర్ఎస్‌లో పదవులు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీ‌ష్‌రెడ్డి అంతా తానై ప్రచార వ్యూహం అమలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్‌కి షాక్ ఇవ్వాలని బీఆర్ఎస్ చూస్తోంది. బీజేపీ భువనగిరి స్థానం నుంచి మాజీ ఎంపీ, డాక్టర్ బూరనర్సయ్యగౌడ్‌ను బరిలో దింపడంతో నియోజకవర్గంలో బలమైన సామాజికవర్గాల అండ దక్కుతుందనే అంచనాతో పాటు, మాజీ ఎంపీగా ఆయనకున్న గుర్తింపు, మోదీ చరిష్మా తమను విజయతీరాలకు చేరుస్తుందని పార్టీనేతలు భావిస్తున్నారు. నల్లగొండ లోక్‌సభ స్థానంలోనూ బీజేపీ హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బరిలో దింపింది. చైతన్యవంతమైన ఓటర్లు ఎవరిని హస్తినకు పంపుతారో చూడాల్సిందే.



ఉత్తుత్తి ప్రణాళికలు

- ప్రతీ సీజన్‌లోనూ లక్ష్యం చేరని పంట రుణాలు
- ప్రతిసారి రైతులకు నిరాశే
- వరి, పత్తికి రుణపరిమితి అంతంతే
- ఈ ఏడాదైనా రుణ పరిమితి పెరిగేనా?

ప్రతీ వ్యవసాయ సీజన్‌లో పంట రుణ ప్రణాళిక కాగితాలకే పరిమితం అవుతోంది. సకాలంలో రుణ ప్రణాళికలు చేసి రైతులను ఆదుకోవాల్సి ఉన్నా, అందుకు అనుగుణంగా పరిస్థితులు లేవు. 2023-24లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.11,500కోట్లకు పైగా రుణ ప్రణాళికలు రూపొందించినప్పటికి అందులో కనీసం రూ.6వేల కోట్ల వరకు కూడా రుణాలు ఇవ్వలేదు.

– నల్లగొండ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 20.50లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. అందులో ప్రధానంగా పత్తి, వరి పంటలు ఉన్నాయి. పత్తి 11.50లక్షల ఎకరాల్లో, వరి 8 లక్షల ఎకరాల్లో, మరో లక్ష ఎకరాల్లో పప్పు దినుసులు, ఇతర పంటలు సాగవుతున్నాయి. పత్తి, వరి పంటలకే అత్యధికంగా పెట్టుబడులు అవసరం. అందుకు అనుగుణంగా పంట రుణ ప్రణాళికలకు పెంచాల్సిన బాధ్యత స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌తో పాటు టెస్కాబ్‌పై ఉంది. బ్యాంకులకు తగిన ఆదేశాలు జారీ చేసి పెంచిన ప్రణాళిక ప్రకారం రుణాలు అందజేయాలి. లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకులను సమన్వయం చేస్తూ రైతులకు రుణాలు పెంచాలి. కానీ, అందుకు తగ్గట్టు పరిస్థితులు లేవు.

బ్యాంకర్లపై అజమాయిషీ ఏదీ?

రాష్ట్ర స్థాయిలో బ్యాంకర్ల సమావేశం జరిగినప్పుడు బ్యాంకర్లు ఇచ్చిన లక్ష్యానికి అనుగుణంగా రుణాలు పంపిణీ చేస్తామని చెబుతున్నా, పంపిణీ సమయంలో రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గతంలో రుణమాఫీ సొమ్మును చెల్లించలేదని, మొండి బకాయిదారులు అంటూ వారిని ఇబ్బందులకు గురి చేయడంతోపాటు ఖాతాలను హోల్డ్‌లో పెడుతూ కొత్త రుణాలు ఇచ్చేందుకు ముప్పుతిప్పలు పెట్టారు. దీనికి తోడు చాలా బ్యాంకుల్లో లక్ష రూపాయలకు మించి రుణాలు ఇవ్వని పరిస్థితి ఉంది. దీంతో పంటల రుణ ప్రణాళికలను రూపొందించి ఏం లాభం అని రైతులు వాపోతున్నారు. బ్యాంకర్లపై ఉన్నతాధికారుల, రాష్ట్ర స్థాయి బ్యాంక్ అధికారుల అజమాయిషీ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తుతోందని పలువురు పేర్కొంటున్నారు. వరి, పత్తి పంటలకు రూ.45వేల వరకు ఒక్కో ఎకరానికి ఇవాల్సి ఉంటుంది. ఏ బ్యాంకు కూడా రుణ ప్రణాళికలకు అనుగుణంగా పంట రుణాలు చెల్లించడ లేదు. ఒక్కో రైతు 5 ఎకరాల వరకు లేదంటే 10 ఎకరాల వరకు పంటలు సాగు చేస్తే రూ.2లక్షల నుంచి రూ.4లక్షల వరకు పెట్టుబడులు అవసరమవుతాయి. క్రాపులోన్ల కింద కేవలం లక్ష రూపాయల వరకే రుణం ఇవ్వడం, కొందరు బ్యాంకర్లు పాలసీలను కూడా చేస్తే రుణం ఇస్తామంటూ మెలిక పెడుతున్నారు. అంటే రూ.లక్షకు రూ.20వేల వరకు పాలసీ చేయాలని చెబుతూ రైతులకు బలవంతంగా అంటగడుతున్నారు. బ్యాంకులు ఇచ్చే రుణాలు సరిపోక రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తెచ్చి పంటలు సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే పంట రుణ ప్రణాళికను బ్యాంకర్లు తప్పనిసరిగా అమలుచేసేలా అధికారులతోపాటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



రుణ పరిమితి పెంచేనా?

ఈ ఆర్థిక సంవత్సరం పంట రుణ ప్రణాళికలు పెరుగుతాయా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2024-25లో పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు నిర్ణయాలకు అనుగుణంగా గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో సాగు చేసే ప్రధాన పంటలకు ఇచ్చే రుణ మొత్తం పెంచుతారా లేదా అనే అయోమయ పరిస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంటల రుణ పరిమితి ఖరారు చేస్తున్నప్పటికీ బ్యాంకర్లు ఏ మాత్రం ఖాతర్ చేయడం లేదు. నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా రుణాలు పంపిణీ చేయాల్సిన బ్యాంకర్లు నానా తిరకాసులు పెడుతూ రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు.

ఈ ఏడాదికి సంబంధించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.13వేల కోట్ల వరకు రుణ ప్రణాళికలు సిద్ధం చేయాల్సి ఉంది. అయితే దీన్ని ఎప్పుడు ఖరారు చేస్తారనే తెలియని అయోమయ పరిస్థితి ఉంది. పత్తి, వరికి సంబంధించి పెద్ద ఎత్తున పెట్టుబడులు అవసరం. విత్తనం నుంచి మొదలు పురుగుల మందులు, ఎరువులు, దుక్కుల దున్నకాలు, కూలిలు, ఇతర అవసరాలకు పెట్టుబడులు పెరిగిపోయిన నేపథ్యంలో పంటల వారీగా ప్రతీ ఎకరాకు ఎంత వరకు రుణ పరిమితి విధిస్తారనేది తేల్చాల్సి ఉంది.

ధాన్యం కొనుగోలులో అలసత్వం వద్దు

కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

సూర్యాపేటరూరల్, ఏప్రిల్ 13: రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని ఇమాంపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 295 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరిస్తున్నామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులను ఇబ్బంది పెట్టినా, మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయకపోయినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులకు అందుబాటులో టార్పాలిన్లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లతా, డీఎస్‌వో మోహన్‌బాబు, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, మార్కెటింగ్ డీఎం శర్మ, ఏపీఎం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండదు

పెన్‌పహాడ్: ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో విక్రయించిన రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా బిల్లులు చెల్లిస్తున్నట్లు అదనపు కలెక్టర్ బీఎస్.లత తెలిపారు. మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, మహ్మదాపురం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 294 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సెలవులు ఉండవన్నారు. కార్యక్రమంలో సివిల్‌సప్లయీ డీఎం రాములు, ఏఎస్‌వో పుల్లయ్య, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఏవో కృష్ణ సందీప్, ఏపీఎం అజయ్‌నాయక్, ఆర్‌ఐ సుందరి మట్టయ్య, సీసీ చన్నయ్య, బీవోఏలు విజయ్, స్వరూప, శైలజ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు మౌలిక వసుతులు కల్పించాలి



ఉపాధిహామీ పనులు పరిశీలిస్తున్న పీడీ మధుసూదన్‌రాజు

మద్దిరాల, ఏప్రిల్ 13: జాతీయ ఉపాధిహామీ పనులు చేసే ప్రదేశాల్లో కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న నెమిల గ్రామశివారులో చెరువులపూడిక పనులు పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించి 100రోజులు పనులు చేసేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఏపీవో గుండు వెంకన్న, ఏపీఎం షైసయ్య, పీఏ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఊర్మిళ, పంచాయతీ కార్యదర్శి షబానా బేగం,కూలీలు పాల్గొన్నారు.



నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రాజెక్టులు పూర్తిచేసి సాగునీరందిస్తాం

- రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయింది
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

• 7లో..



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యాపేట ఎమ్మెల్యే జగదీ‌ష్‌రెడ్డి

తిట్ల పురాణంతోనే కాలం గడుపుతున్న కాంగ్రెస్

- ప్రజల కోసం పోరాడుతున్న కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేరు
- మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి

• 7లో..

తిరుమలగిరి మార్కెట్‌కు 47వేల బస్తాల ధాన్యం

మార్కెట్ చరిత్రలోనే అత్యధికంగా ధాన్యం బస్తాల రాక

బారులు తీరిన ట్రాక్టర్లు, భారీగా ట్రాఫిక్ జాం



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం రాశులు

తిరుమలగిరి, ఏప్రిల్ 13: తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు శనివారం రికార్డు స్థాయిలో ధాన్యం వచ్చింది. మార్కెట్ చరిత్రలోనే రైతులు 47 వేలకు పైగా భారీగా ధాన్యం తెచ్చారు. ఈ నెల ప్రారంభంలో 20వేస్తాల ధాన్యం రాగా, వారం రోజుల క్రితం 32 వేలు, రెండు రోజుల క్రితం 44,026 బస్తాల ధాన్యం వచ్చింది. శనివారం 703 మంది రైతుల ద్వారా 47,660 బస్తాలు, 30,498 క్వింటాళ్ల ధాన్యం మార్కెట్‌కు వచ్చింది. వీటిలో ఆర్ఎన్ఆర్‌లు 5820 బస్తాలు.. 3720 క్వింటాళ్ల ధాన్యం రాగా, గరిష్ఠ ధర రూ.2257, కనిష్ఠ ధర 1700 ధర పలకగా, ఐఆర్-64 రకం 41,690 బస్తాలు.. 26,682 క్వింటాళ్ల ధాన్యం రాగా, గరిష్ఠంగా రూ.1980, కనిష్ఠంగా రూ.1700ను రైతులకు చెల్లించారు. హెచ్ఎంటీ రకం 45 బస్తాలు.. 29కింటాళ్ల ధాన్యం రాగా గరిష్ఠంగా రూ.1800, కనిష్ఠంగా రూ.1800, ఎస్ఎం రకం 105 బస్తాలు.. 67 క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.2017, కనిష్ఠంగా రూ.1923 ధర నమోదైనట్లు కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. ధాన్యం ఎక్కువగా వచ్చినందున ఆది, సోమవారాలు మార్కెట్‌కు సెలవు ప్రకటించినట్లు తెలిపారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ అదనపు కలెక్టర్ లత పరిశీలించారు.

బారులు తీరిన ట్రాక్టర్లు, బారీగా ట్రాఫిక్ జాం

ధాన్యం లోడుతో ట్రాక్టర్లు, ఆటోలతో రైతులు వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం రాత్రి నుంచే చేరుకున్నారు. మార్కెట్ గేట్ శనివారం ఉదయం 5గంటలకు తెరవగా, మార్కెట్ సమీపంలో బారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. జనగాం-సూర్యాపేట జాతీయ రహదారి, తొర్రూర్ రోడ్డులో కిలో మీటర్ దూరం నుంచి రెండు వరుసల్లో వందల ట్రాక్టర్లు రోడ్డుపై నిలపడంతో, ఉదయం 5గంటల నుంచి 10గంటల వరకు ట్రాఫిక్ జాం అయ్యింది.

రైతులకు మద్దతు ధర చెల్లించాలి: ఎమ్మెల్యే సామేల్

వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు మద్దతు ధర చెల్లించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు. మార్కెట్‌కు అత్యధికంగా ధాన్యం వచ్చినందున వ్యాపారులు రైతులను మోసం చేయకుండా మద్దతు ధర చెల్లించాలన్నారు. అధికారులు ప్రతీ ధాన్యం రాశిని పరిశీలించి మంచి ధర లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇదిలా ఉంటే తిరుమలగిరి మార్కెట్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను తొలగించాలన్నారు. సుమారు గంట పాటు మార్కెట్‌లో కలియదిరిగిన ఎమ్మెల్యే అక్కడే ఉన్న సోడా బండిపై సోడా తాగారు. అంతకుముందు తిరుమలగిరిలో నేడు జరిగే తుంగతుర్తి నియోజకవర్గస్థాయి, ఎంపీ ఎన్నిక సన్నాహక సమావేశ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేష్, జనార్దన్, కార్యదర్శి శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్ : కోర్టులో రిమాండ్

భువనగిరి రూరల్, ఏప్రిల్ 13: భువనగిరి శివారులోని పగిడిపల్లిలో 8 ఫిబ్రవరి 2024న రంగ నర్సింహకు చెందిన తాళం వేసి ఉన్న ఇంటిలో చొరబడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని కోర్టులో రిమాండ్ చేసినట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ-2 శివనాగ ప్రసాద్ తెలిపారు. రంగ నర్సింహ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లడంతో పెద్దపల్లికి చెందిన సయ్యద్ సఫియోద్దీన్ ఇంటి తాళాలను పగులగొట్టి బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించుకుపోయాడు. శనివారం పోలీస్ పెట్రోలింగ్, నిర్వహిస్తున్న సమయంలో సయ్యద్ సఫీయోద్దీన్‌ను అనుమానంతో ప్రశ్నించగా ఆ దొంగతనం తానే చేసినట్లు ఒప్పుకున్నాడు. అయితే బంగారు ఆభరణాలు విక్రయించగా వచ్చిన రూ.60వేలు, వెండి పట్టగొలుసులను స్వాధీనం చేసుకొని కోర్టు ముందు హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

మోత్కూరు, ఏప్రిల్ 12: మోత్కూరు మండలం కొండగడప, పాటిమట్ల గ్రామాల మధ్య శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పాటిమట్ల కాశవాడకు చెందిన షేక్ అజీద్ తీవ్రంగా గాయపడ్డాడు. స్కూటర్‌పై వెళుతున్న అజీద్‌ను ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందంటున్నారు. గాయపడిన అజీద్‌ను 108లో కామినేని ఆస్పత్రికి తరలించినట్లు ఈఎంటీ రంజిత్, పైలెట్ శంకర్ తెలిపారు. కారు చౌటుప్పల్ మండలం ఏపీలింగోటం గ్రామానికి చెందినదిగా చెప్పుకుంటున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

SUPER HIT నేడే చూడండి




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30 | శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.50,8.35
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.20,7.20,10.25
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25,4.05,10.35
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.20,7.55,11.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10,1.15,7.45,10.50
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,4.30,7.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,4.45,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55,7.55
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30,7.50
సినిమాస్ - బాలానగర్ 1.30,7.50
సినిమాస్ - చందానగర్ 1.30,7.50
సినీటౌన్ - మియాపూర్ 10.10,7.50

GLOBAL CINEMAS RELEASE

RE RELEASING ON 19TH APRIL



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.30,3.00,6.30,9.30

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.30am | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am
BR హైటెక్ 70 - మాదాపూర్ 8.00am | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am (special morning Show)
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,1.20,7.30,10.35
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.15,1.25,7.35,10.30
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
జెమిని 70ఎంఎం - వరంగల్ 8.00am | శ్రీదేవి - హన్మకొండ 10.50am

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA (GANESH) 9296509333

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



PRK FILMS 8919077130/9154578901

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట | లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్

మరియు మీ అభిమాన థియేటర్లలో

SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



SRI VEERABHADRA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | తాకూరి - ఇసిఐఎల్ 6.00pm
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00pm | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45am
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 4.25pm | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.35pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.20pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.50pm | ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.55pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
గలేరియా - పంజాగుట్ట 1.25pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.10pm
ఇకాన్ - హైటెక్‌సిటీ 4.15pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.20pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.35pm | సినిమాస్ - బాలానగర్ 5.20pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.55pm | సినిమాస్ - చందానగర్ 2.40pm

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.35am

ఎస్2 - వరంగల్ | సినిమాస్ - ఆర్మూర్ | సూర్య క.మం. - నెక్కొండ | భవాని 70 - కొత్తకోట
శ్రీదేవి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | విక్రాంత్ 70 - మిర్యాలగూడ | భువనేశ్వరి 70 - విజా
గీతా - నిజామాబాద్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | తిరందాస్ 70 - కరీంనగర్ | రంగ 70 - వనపర్తి
దేవిమాల్ - నిజామాబాద్ | నేషనల్ 70 - కల్వకుర్తి | సాయి డీలక్స్ - నర్సాపూర్ | శ్రీ రాము 70 - సుల్తానాబాద్ | వీరభద్రేశ్వరి 70 - కొత్తగూడెం

SHIVA SAI FILMS 9030161717

SUPER HIT నేడే చూడండి



ఆర్తి 70 - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 am
జెమిని 70 - మంచిర్యాల 11.00,2.00,6.00,9.00
సాయి డీలక్స్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30am
ఎస్2 సినిమాస్ - వరంగల్ 11.30am
సాయిరాం 70ఎంఎం - ఖమ్మం 11.30am
శివ 70ఎంఎం - కరీంనగర్ 11.30am


SRI LAKSHMI GAYATRI FILMS 9391176659



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.30,9.30 | అంజలి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | ఇంద్ర పద్మావతి 70 ఎంఎం - కాచిగూడ 2.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,7.45 | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.00,4.00,7.30 | సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00,7.20,10.30 | ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,4.40,7.50,11.00 | ఆర్.కె. - బంజారాహిల్స్ 4.15,10.45
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.20,10.20 | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20,10.30 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,7.20 | ఏషియన్ రాధిక - కాప్రా 1.40pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,10.45 | మూవీటైమ్ - అమీర్‌పేట 7.30pm | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.45,8.00 | స్టైమాల్ - సనత్‌నగర్ 4.00pm | టివోలి - సికింద్రాబాద్ 10.40,7.50

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,6.30 | సినీటౌన్ ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.15pm
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 2.30,6.30 | కుమార్ 70 - కాచిగూడ 11.30,2.30,6.30,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.40,5.45,11.25 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.40,7.35 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.00,7.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.15,4.25,7.30,10.20 | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.10,4.40 | స్టైమాల్ - సనత్‌నగర్ 7.30 pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,5.10 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30,10.25 | టివోలి - సికింద్రాబాద్ 4.50pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,4.35 | ఏషియన్ రాధిక - కాప్రా 4.40 pm | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,9.30
మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,5.10,8.00 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,10.30 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.50pm
సుధా - శాలిబండ 2.10,11.00 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.15,10.30 | మూవీమ్యాక్స్ - మౌలాలి 11.15,5.15,11.00

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

కేసీఆర్ కుటుంబం నుంచి

తెలంగాణను రక్షించుకోవడమే లక్ష్యం

● భువనగిరి గడ్డ.. కాంగ్రెస్ అడ్డా ● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి, చిత్రంలో బీర్ల అయిలయ్య, అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్, ఏప్రిల్ 13: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కేసీఆర్ పాలయ్యిందని, కల్వకుంట్ల కుటుంబం నుంచి తెలంగాణను రక్షించుకోవడమే లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో ఆగమైన తెలంగాణ ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందని, రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి ఫాంహౌ‌స్‌లో తిష్టవేసి పదేళ్ల పాలనలో ఒక్కరేషన్ కార్డు ఇవ్వలేదని, తనను ఓడించాలని కంకణం కట్టుకున్న కేసీఆర్‌ను రాజకీయంగా ఖతం చేయాలని శపథం చేశానన్నారు. కులం, మతం పేరు చెప్పుకొని ముందుకొస్తున్న బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యను నమ్మవద్దన్నారు. ఆలేరు నుంచి చామలకు లక్ష మెజార్టీ ఇవ్వాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు, చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి కోమటిరెడ్డి బ్రదర్స్ అండగా ఉంటారని, మాట ఇస్తే ప్రాణం పోయినా తప్పమన్నారు. భువనగిరి గడ్డ.. కాంగ్రెస్ అడ్డా అన్నారు. గతంలో తనను భువనగిరి ఎంపీగా ఆదరించినట్లే ప్రస్తుతం కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. 2019లో తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఎంపీగా గెలిపించినట్లే చామలను తప్పకుండా గెలిపిస్తానని భరోసా ఇచ్చారు. మునుగోడు ఉపఎన్నికలో తనకు అండగా నిలిచిన వ్యక్తి బీర్ల అన్నారు.

చామలను అధిక మెజార్టీతో గెలిపించాలి

చామలను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తూ ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల పథకాలను అంచెలవారీగా చేపడుతూ ప్రజల హృదయాల్లో నిలిచిపోతున్నారని, తనును ఎంపీగా గెలిపిస్తే కోమటిరెడ్డి సోదరుల సహకారంతో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అన్నం సంజీవరెడ్డికి, రాష్ట్ర నాయకుడు జనగాం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటి మధుసూదన్‌రెడ్డి, గిరి గౌడ్, వెంకట్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌గౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం, పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతి గౌడ్, స్థానిక మునిసిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్, ముక్కెర్ల మల్లేశం, గౌళికార్ అరుణరాజేష్, బిట్టు సరోజ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్‌లు పూర్తిచేసి సాగునీరందిస్తాం

● తెలంగాణలో బీఆర్‌ఎస్ పని అయిపోయింది ● మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

దేవరకొండ, ఏప్రిల్ 13: డిండి ఎత్తిపోతల, ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్ట్‌లు పూర్తి చేసి, గుట్టలపై ఉన్న గ్రామాలకు లిఫ్టుల ద్వారా సాగునీరందించడమే కాంగ్రెస్ లక్ష్యమని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం దేవరకొండలో జరిగిన నల్లగొండ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గానికి తనకు అనుబంధం ఉందని, దేవరకొండ మండలం ముదిగొండ తన అమ్మమ్మ ఊరని చిన్ననాటి సంఘటనలు గుర్తు చేశారు. ఎంపీగా దేవరకొండ నియోజకవర్గానికి 10వేల ఇళ్లు మంజూరు చేసి, నిర్మించానన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు ఇళ్లు నిర్మించలేదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎస్‌ఎల్‌బీసీని పట్టించుకోలేదని, డిండికి ఎక్కడి నుంచి నీరు అందిస్తారో తేల్చలేని దుస్థితి అని ధ్వజమెత్తారు. నక్కలగండి, కంభాలపల్లి, పొగిళ్ల, పెద్దగట్టు, ఏకేబీఆర్ లిఫ్టులను పూర్తి చేస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ 14 స్థానాలకుపైగా గెలుస్తుందన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రావి నారాయణరెడ్డి మాదిరిగానే దేశచరిత్రలో నిలిచిపోయే విధంగా నల్లగొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. అధ్యక్షత వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ఎస్‌ఎల్‌బీసీ, డిండి, నక్కలగండి ఐదు లిఫ్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌కు లక్ష మెజార్టీకి పైగా ఓట్లతో గెలిపించే బాధ్యత అందరిపై ఉందన్నారు. రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి తన విజయానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మాధవరం దేవేందర్‌రావు, సిరాజ్‌ఖాన్, జాల నర్సింహరెడ్డి, ఆలంపల్లి నర్సింహ, జాన్‌యాదవ్, జూలూరి ధనలక్ష్మి, లోకసాని శ్రీధర్‌రెడ్డి, గుంజ రేణుక నారాయణ, దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పవన్‌కుమార్, సంజీవరెడ్డి, కర్నాటి లింగారెడ్డి, సర్వయ్య యాదవ్, నజీర్ అహ్మద్, యూనుస్, రాంసింగ్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జానారెడ్డి, చిత్రంలో అభ్యర్థి రఘువీర్‌రెడ్డి

కేసులు, ఫేక్ న్యూస్, తిట్ల పురాణంతోనే కాలం గడుపుతున్న కాంగ్రెస్

● ప్రజల కోసం పోరాడుతున్న కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేరు ● మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి

నకిరేకల్, ఏప్రిల్ 13: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోజూ కేసులు, ఫేక్‌న్యూస్, తిట్ల పురాణంతోనే కాలం గడుపుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి విమర్శించారు. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో శనివారం జరిగిన బీఆర్‌ఎస్ నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తప్పించుకునేందుకే ఇలాంటి వార్తల డ్రామాలు మొదలు పెట్టిందన్నారు. కేసీఆర్ లాగు ఊడగొడతామని, ఇంకా పలు అసభ్య పదజాలంతో కాంగ్రెస్ పెద్దలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజల కోసం పోరాడుతున్న కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పంట పొలాలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్న రైతులకు మనోధైర్యం చెప్పాలన్న ఉద్దేశంతోనే కేసీఆర్ సూర్యాపేటకు వచ్చి స్వయంగా రైతుల బాధలు విన్నారని పేర్కొన్నారు. ఎండిన పొలాలకు ఎకరానికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలనడం తప్పా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులకు బ్యాంకు అధికారులు కొత్త రుణాలు ఇవ్వడం లేదని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రూ.500 బోనస్ ఇస్తారన్న రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 200మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వంలో ఏ మాత్రం చలనం లేకుండా పోయిందని అన్నారు. బీజేపీ నాయకులకు ప్రజల కష్టాలు పట్టడం లేదని, సీఎం రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి కలిసి బీఆర్‌ఎస్‌పై చేస్తున్న కుట్రలను పార్లమెంటు ఎన్నికల్లో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బి.లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, చిత్రంలో అభ్యర్థి క్యామ మల్లేష్

మగాళ్లు.. మొనగాళ్లు ఉన్న పార్టీ బీఆర్‌ఎస్

ఆలేరు రూరల్: మగాళ్లు మొనగాళ్లు ఉన్న పార్టీ బీఆర్‌ఎస్ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆరోపించారు. ఆలేరులో జరిగిన బీఆర్‌ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద రోజుల్లోనే తెలంగాణ ప్రజలు రేవంత్ పాలనపై తిరగబడ్డారని, 120 రోజులు గడుస్తున్నా ఒక్క పథకం అమలు చేయలేదన్నారు. వంద రోజుల పాలనలో రాష్ట్రంలో 250 మంది రైతులు చనిపోయినా సీఎంకు చలనం లేదన్నారు. నాయకులను తయారు చేసే, ఉత్పత్తి కార్మాగారం బీఆర్‌ఎస్ పార్టీదన్నారు. మంత్రి కోమటిరెడ్డి జిల్లాలోని మిల్లర్లతో కుమ్మక్కై ఒక్కో మిల్లుపై రూ.3కోట్ల లంచం తీసుకొని రైతుల రక్తంతో ఢిల్లీకి కప్పం కడుతున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఇప్పటివరకు నిజమైన బాధితులు ఎవరూ బహిరంగంగా ఫిర్యాదు చేయలేదన్నారు. నల్లగొండ, భువనగిరి ఎంపీ సీట్లు బీఆర్‌ఎస్‌కే కైవసమన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, టెస్కాబ్ వైస్‌చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ బీకూ నాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్‌గౌడ్, మునిసిపల్ చైర్మన్ శంకరయ్య, జడ్పీటీసీలు అనురాధ, గోపాల్, తుంగ బాలు, వెంకటయ్య, ఖలీల్ పాల్గొన్నారు.

అతివేగంతో అదుపు తప్పి బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్

కుమారుడు మృతి, తండ్రికి తీవ్రగాయాలు

మఠంపల్లి, ఏప్రిల్ 13 : బైక్‌ను టిప్పర్ ఢీకొన్న ఘటనలో తొమ్మిదేళ్ల బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెం గ్రామసమీపంలో శనివారం జరిగింది. ఎస్‌ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెర్వు మండలం చింత్రియాల గ్రామానికి చెందిన చెడపంగు కృష్ణయ్య, తన కుమారుడు పవన్‌కుమార్‌తో కలిసి మఠంపల్లికి పనినిమిత్తం బైక్‌పై వచ్చారు. పని ముగించుకుని తిరిగి చింత్రియాలకు బయలుదేరారు. రఘునాథపాలెం గ్రామశివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద చింత్రియాల నుంచి రఘునాథపాలెం వైపు వెళ్తున్న టిప్పర్ అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టి పవన్‌కుమార్(9) పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి కృష్ణయ్యకు తీవ్రగాయమైంది. అతివేగం కారణంగా టిప్పర్ పల్టీకొట్టింది. టిప్పర్ డ్రైవర్ ఎం.పండుకు స్వల్పగాయాలయ్యాయి. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఐదు లీటర్ల సారా స్వాధీనం

తుంగతుర్తి, ఏప్రిల్ 13 : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలో ఐదు లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ ఏడుకొండలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏనుకుంటతండా, మానాపురం గ్రామాల్లో శనివారం ఎక్సైజ్, సివిల్ పోలీసులు ఆధ్వర్యంలో దాడులుచేశారు. ఈ మేరకు తండాకు చెందిన బానోతు లింగమ్మ ఇంట్లో ఉన్న ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐ గణేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

తొమ్మిది క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

మునగాల, ఏప్రిల్ 13 : సూర్యాపేట జిల్లా మునగాల మండలంలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ బీ అంజిరెడ్డి తెలిపారు. కోదాడ మండలం తమ్మరబండపాలెం గ్రామానికి చెందిన రాయపూడి రాంబాబు ఆయా గ్రామాల్లో కిలో రూ.6లకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, మునగాల మండలం నేలమర్రి గ్రామానికి చెందిన గుడిపూడి నాగయ్యకు కిలో రూ.13లకు విక్రయిస్తున్నాడు. తమకు అందిన సమాచారం మేరకు దాడి చేసి నాగయ్య ఇంట్లో నిల్వ చేసిన తొమ్మిది క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ అంజిరెడ్డి తెలిపారు.

పుట్టిన గడ్డకు సేవలందించడం సంతృప్తి



శస్త్రచికిత్స చేయించుకున్న వారితో ఏసిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వైద్యులు

చిట్యాలరూరల్, ఏప్రిల్ 13 : ఏదేశంలో ఉన్నా పుట్టినగడ్డకు సేవలందించడం అదృష్టమని, అది ఎంతో సంతృప్తికరంగా ఉంటుందని అమెరికా తెలుగు అసోసియేషన్(ఆటా) మాజీ అధ్యక్షుడు ఏసిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, డీసీసీబీ వైస్‌చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో ఏసిరెడ్డి శ్రీరాంరెడ్డి, ఏసిరెడ్డి కృపాకర్‌రెడ్డిల జ్ఞాపకార్థం చెన్నైకి చెందిన శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, అమెరికా తెలుగు అసోసియేషన్ సౌజన్యంతో ఈ నెల 5వ తేదీన మెగా కంటి శుక్లాల శస్త్రచికిత్స వైద్యశిబిరాన్ని ప్రారంభించగా 12వ తేదీన ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదేశంలో ఉన్నా స్వగ్రామంపై మమకారం తగ్గదని పుట్టినగడ్డకు సేవలందించడం మరువకూడదన్నారు. ఆటా ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. వైద్యశిబిరంలో సుమారు 960 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 86 మందికి శుక్లాల శస్త్రచికిత్సలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు శంకర్, స్వేత, అభిశిక్త, తెలంగాణ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భైరం రాజు, శివ, ప్రశాంత్, భాను, గోపి, తమిల్ హర్షన్, మురళి, భరత్, సత్యరాజ్ రంజిత్‌కుమార్, శివ, ప్రశాంత్, బాలుప్రసాద్, ఉదయ్‌కిరణ్, వెంకటేశన్, మురుగన్, సత్యరాజన్ సిబ్బంది పాల్గొన్నారు.

యాదగిరికొండపై శాస్త్రోక్తంగా నిత్య పూజలు



నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 13: యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దివ్యక్షేత్రంలో శనివారం శాస్త్రోక్తంగా నిత్య పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపిన ఆచార్యులు పంచామృతాలతో అభిషేకించి, తులసి దళాలతో అర్చించారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమ శాస్త్రరీతిలో వైభవంగా చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో స్వయంభువులకు నిత్యకైంకర్యాలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. ఈ ఆలయాల్లో సాయంత్రం వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి. శివాలయంలో స్ఫటికమూర్తులకు నిత్యారాధనలు, యాగశాలలో నిత్య రుద్రహవన పూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి. భక్తజనులు సాధారణంగా ఉంది. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 47,06,020 ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. శివాలయంలో సీతారామచంద్ర స్వామివారి వసంతోత్సవాలు కొనసాగాయి. ఆలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శనివారం నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి భువనగిరి బుడతడు



తారక్‌నంద

భువనగిరి టౌన్, ఏప్రిల్ 13: పట్టణంలోని ఆర్కే హాస్పటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ చావా అశ్లేష దంపతుల కుమారుడు చావా తారక్‌నంద ప్రతిష్ఠాత్మక ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కాడు. దేశంలోనే అతి తక్కువ సమయంలో 100దేశాల రాజధానుల పేర్లు కేవలం ఒక నిమిషం 42 సెకన్ల వ్యవధిలో చెప్పడం ద్వారా రికార్డు సొంతం చేసుకున్నాడు. ఎల్‌కేజీ చదువుతున్న తారక్ గత నెలలో సమర్పించిన వీడియో ఆధారంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు అతడి రికార్డును గుర్తించి శనివారం దేశ రాజధాని ఢిల్లీలోని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందజేశారు. అయితే తారక్‌నంద అక్క చావా ఆకృతి కూడా ఏడాది క్రితం రెండో తరగతి చదువుతూ 195 దేశాల రాజధానులను నాలుగు నిమిషాల 50 సెకన్ల వ్యవధిలో చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ రికార్డును సొంతం చేసుకుంది. ఈ మేరకు అక్క, తమ్ముడు ఏడాది వ్యవధిలో ఇరువురు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడంతో పలువురు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వెలికి తీసిన తల్లిదండ్రులను అభినందిస్తున్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో వైన్‌షాప్ దగ్ధం

● దాదాపు రూ.50లక్షల ఆస్తి నష్టం

శాలిగౌరారం, ఏప్రిల్ 13: షార్ట్ సర్క్యూట్‌తో వైన్స్ షాపు దగ్ధమై సుమారు రూ.50 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ఈ ఘటన శాలిగౌరారం మండల కేంద్రంలోని శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, ఎక్సైజ్ ఎస్‌ఐ చాంద్‌బీ తెలిపిన వివరాల ప్రకారం... శాలిగౌరారం మండల కేంద్రంలోని గురజాల రోడ్డులో ఉన్న శ్రీదేవి వైన్స్ (షాప్ నెంబర్ 105)లో శుక్రవారం రాత్రి 10 గంటలకు నిర్వాహకుడు బట్ట సైదులు దుకాణాన్ని మూసి వేసి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి 12 గంటలకు ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పక్కన ఉన్న ఇంటి యజమాని కల్లూరి మల్లయ్య గమనించారు. వెంటనే షాప్ నిర్వాహకుడు సైదులుకు సమాచారం అందించారు. హుటాహుటిన వచ్చిన వారు విద్యుత్ సరఫరా నిలిపివేయించారు. 100కు సమాచారం అందించారు. స్థానికులు మంటలు చల్లార్చడానికి ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాకపోవడంతో నకిరేకల్ నుంచి ఫైరింజన్ తెప్పించి మంటలు చల్లార్చారు. అప్పటికే దాదాపు విలువైన సామగ్రి మంటలకు ఆహుతైంది. ఫ్రిడ్జిల వద్ద షార్ట్‌సర్క్యూట్ జరగడం వల్లే దుకాణం దగ్ధమైనట్లు గుర్తించారు. దుకాణం దగ్ధం కావడం వల్ల షాపులోని దాదాపు రూ. 50వేల నగదు, 3 పెద్ద ఫ్రిడ్జిలు, ఇన్వెటరీ బ్యాటరీలు, 71 కాటన్ల లిక్కర్, 15 కాటన్ల బీర్లు, కౌంటర్ మిషన్, క్యాష్ కౌంటర్, 8 సీసీ కెమెరాలు, 3ర్యాకులు పూర్తిగా దగ్ధమయ్యాయి.

దాదాపు రూ. 50లక్షల వరకు నష్టం జరిగినట్లు షాప్ నిర్వాహకుడు బట్ట సైదులు పేర్కొన్నారు. సైదులు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, ఎక్సైజ్ ఎస్‌ఐ చాంద్‌బీ కేసు నమోదు చేసుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.



శాలిగౌరారంలో దగ్ధమైన శ్రీదేవి వైన్‌షాప్

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 13: గుర్తు తెలియని కారు ఢీకొన్న ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ప్రమాదం నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి శివారులో జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్‌ఐ ఎస్.అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... సుమారు 60 ఏళ్ల లోపు ఉన్న వ్యక్తి జాతీయరహదారిపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఆ సమయంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వైపునకు అతివేగంగా వెళ్తున్న తెలుపురంగు గల గుర్తు తెలియని కారు ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలవడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గోపలాయపల్లి పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అంతిరెడ్డి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేర్చాలి



కోదాడలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి ఇంటికి అతికిస్తున్న నాయకులు

కోదాడ టౌన్, ఏప్రిల్ 13 : ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ఇంటింటికీ చేర్చాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ అన్నారు. శనివారం పార్టీ పట్టణ అధ్యక్షుడు సాతులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ప్రచార వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోదీ విధానాలు, సంక్షేమ పథకాలతో, మేకింగ్ ఇండియా పనులతో దేశం ముందుకు దూసుకుపోతోందన్నారు. మూడోసారి మోదీ ప్రభుత్వం దేశానికి అవసరం అని ప్రజలంతా భావిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఇన్‌చార్జి ఓరుగంటి కిట్టు, ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి గోదేశి లక్ష్మణ్, ఆర్టీఏ సెల్ కన్వీనర్ కొండ్ల రవికుమార్, పట్టణ ప్రధానకార్యదర్శి మునగ నరేష్, కోటకొమ్ముల భాగ్యలక్ష్మి, వంగాల పిచ్చయ్య, పిడతల శంకర్, బంధం తిరుపయ్య, కుదుమూరి విశ్వేశ్వరరావు, ఉడత విశ్వనాథం, పెండ్ర లక్ష్మయ్య, రాయల్ నరసింహారావు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం



పాఠశాలలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల, ఏప్రిల్ 13 : పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయమని ఎస్ఐ రవీందర్‌నాయక్ అన్నారు. నేరేడుచర్ల ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సర పదో తరగతి విద్యార్థులు రూ.30వేలు వెచ్చించి ఏర్పాటు చేయించిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, శ్రావణి, ఉపాధ్యాయులు నర్సకుమారి, పద్మావతి, సైదులు, రషీద్‌ఖాన్, వెంకటేశ్వరావు, ప్రభాకర్‌రెడ్డి, అన్నపూర్ణ, నర్సింహారావు, కళ్యాణి, కృష్ణప్రసాదు, శ్రీనివాసరావు, శ్రవంతి, కల్పన, శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నామాల ఆజాద్

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 13 : పీడీఎస్‌యూ నాయకుడు, విద్యార్థి ఉద్యమవీరుడు జార్జిరెడ్డి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన ఆయన వర్ధంతి సదస్సులో ఆయన మాట్లాడారు. జార్జిరెడ్డి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేసేలా నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకొచ్చే కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర అఖిల్‌కుమార్, వీరబోయిన రమేష్, వెంకటేష్, యాసిన్, సుహాస్, రాజు, సుష్మ, లక్ష్మి, రమణ, సొహైల్ తదితరులు పాల్గొన్నారు.

సాగు భూమిగా మారుతున్న చెర్వు శిఖం



కోమటికుంట చెర్వును మట్టితో పూడ్చిన రైతులు

పాలకవీడు, ఏప్రిల్ 13 : వందల ఎకరాల్లో నీటితో కళకళలాడుతున్న చెర్వులు తీవ్ర వర్షాభావంతో నీరు లేక బోసిపోతున్నాయి. ఇదే అదునుగా కొందరు రైతులు ఎక్స్‌కవేటర్లతో చెర్వు మట్టిని తొలగించి, చెర్వు శిఖాన్ని పంట పొలాలుగా మార్చుతున్నారు. మండలంలోని కోమటికుంట గ్రామానికి చెందిన సర్వేనెంబరు 167లోని ఊరచెర్వు వంద ఎకరాల్లో ఆహ్లాదకరంగా ఉండేది. కాలక్రమంలో కొందరు చెరువు శిఖాన్ని ఆక్రమించి వ్యవసాయ భూమిగా మారుస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆక్రమణలతో చెరువు విస్తీర్ణం కుంచించుకుపోతోంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం నీటికొరత మీద దృష్టి పెట్టి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తుండగా మరోవైపు అధికారుల నిర్లక్షంతో గ్రామీణ ప్రాంతాల్లోని చెర్వులు ఆక్రమాలకు గురవుతున్నాయి. అదేవిధంగా మండలంలోని జాన్‌పహాడ్, చెరువుతండా, పాలకవీడు, ఎల్లాపురం గ్రామాల్లో చెర్వుల శిఖం భూములను పంట పొలాలుగా మార్చినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై నీటిపారుదల శాఖ ఏఈ సతీష్‌ను వివరణ కోరగా చెర్వులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వర్షాలతో ప్రజలకు ఊరట

కోదాడ టౌన్ / కోదాడ రూరల్, ఏప్రిల్ 13 : కోదాడ పట్టణంతో పాటు మండలంలో శనివారం వర్షం కురిసింది. కొద్దిరోజులుగా ఉక్కపోతతో ఉన్న ప్రజలు వాతావరణంతో చల్లబడటంతో పాటు వర్షంతో ఊరటచెందారు. కోదాడలో ఐదు నిమిషాల పాటు వర్షం పడటంతో రోడ్లు వర్షపు నీటితో జలమయమయ్యాయి. మండలంలోని దోరకుంట, గుడిబండ, తమ్మర, కొమరబండ, నల్లబండగూడెం గ్రామాల్లో చిరుజల్లులు పడడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. బావులు, బోర్లు, చెరువుల కింద సాగు చేసిన పంటలు 80శాతం వరకు పూర్తికావడంతో కురిసిన వర్షంతో ఎటువంటి ఇబ్బందిలేదని పలువురు రైతులు తెలిపారు.

CLASSIFIEDS

HOUSE FOR SALE

★ Sharada Enclave 2BHK Flats, Independent Houses, Duplex Houses for Sale @ Sita Nagar, Bhongir Town. Contact: +91-8002112115, +1(310) 717-0637 (Whatsapp)

AJY_134889

హోమ్ లోన్స్ ఇవ్వబడును

★ ముత్తూట్ ఫిన్‌కార్ప్ సంస్థ నుండి మీ ఇంటిపై (స్లాబ్, రేకులు) లోన్ ఇవ్వబడును. ఐ.టి అవసరం లేదు, సింగిల్ డాక్యుమెంట్కు, చిరు వ్యాపారులకు, కూలీ పనివారికి, నెల జీతం వచ్చు వారికి లోన్ ఇవ్వబడును. సంప్ర: 9985342159

AJY_135249

WANTED

» SOUS CHEF for Newly Opening Multi - Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume : m3344b@gmail.com

AJB-182035

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

★ M.Padmavathi, W/o. Laxmi Narayana ప్లాట్ కాగితాల ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. సర్వేనెం. 1236, 1237, డాక్యుమెంట్ నెం. 1589/1979, SRO Nalgonda దొరికినవారు ఇవ్వగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్ర: 99121 40670

AJY_

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/- Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST 9985413656 9985413365

SURYAPET DIST 9703618713, 9985401015

YADADRI BHONGIRI DIST 9177572576

జిల్లాలో ఆధ్యాత్మిక సందడి





పెన్‌పహాడ్‌లో సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు, నాగారంబంగ్లాలో గంగదేవమ్మ విగ్రహాల ఉరేగింపు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 13 : మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో శనివారం శ్రీకంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవి విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తుల సందడితో పురోహితులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, రామయ్యశర్మ బృందంతో స్వామివారి కళ్యాణంతో పాటు ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి బోనాల గంపలతో భక్తులు దేవాలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేకపోతుల సైదమ్మ, సీతారాములు, గౌడ సంఘం అధ్యక్షుడు మేకపోతుల రామదాసు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు, ఏఎస్ఐ మేకపోతుల శంకర్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మేకపోతుల జానయ్య, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, నవీన్, గుడెపురి సైదులు, మేకపోతుల సైదులు, మాజీ సర్పంచ్ మేకపోతుల పిచ్చయ్య, సుందర్, విజయ్, మహేష్, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ

మండలకేంద్రంలోని సీతారాంపురంకాలనీలో సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గ్రామపురోహితుడు ఇరువంటి శివరామకృష్ణశర్మ బృందం ప్రత్యేక పూజా కార్యక్రమాలను పూర్తిచేశారు. భక్తుల సందడి మధ్య గరుడస్తంభాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో అర్రెపు సూర్యనారాయణ, గున్‌రెడ్డి బిక్షంరెడ్డి, నీలకంఠం రవీందర్, జయరామకృష్ణ, గోళ్ల శంకర్‌రావు, కొండ శ్రీనివాస్, బొమ్మగాని లక్ష్మయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని కందులవారిగూడెం గ్రామంలోని కోదండ రామాలయం 24వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యహవాచనం, మంటపారాధన, మూలవర్యులకు, ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం, మంత్ర పుష్పం స్వామి వారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పోరెడ్డి పుల్లారెడ్డి, సీతమ్మ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ బైరెడ్డి బక్కిరెడ్డి, మాజీ సర్పంచ్ అలివేలు, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మంత్రి, ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ నెల 19, 20, 21న వైభవంగా ఆలయంలో నిర్వహించే విగ్రహ, ధ్వజ స్థంభ ప్రతిష్ఠాపన, శ్రీరామ కల్యాణమహోత్సవాలకు హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మునిసిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, ఆలయక కమిటీ సభ్యుడు కొణతం చిన వెంకటరెడ్డి, రాచకొండ రాంమోహన్‌రావు, పులిజాల రమణారావు, గోళ్ల సుధాకర్, అలుక సైదిరెడ్డిలు ఆహ్వానించారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని పార్వతీ సహిత భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో త్రినేత్రుడి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పుష్పాభిషేకం నిర్వహించనున్నట్లు శివాలయం భక్తబృందం సభ్యులు గుండా శ్రీనివాస్ తెలిపారు. స్వామివారి నక్షత్రం సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పుష్పాభిషేకం నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా ఉదయం దేవాలయంలో పంచామృతాలతో అభిషేకంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 14 రకాల పూలతో దేవదేవుడికి అభిషేకం చేస్తున్నామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

నాగారం : నాగారం బంగ్లా గ్రామంలో గంగదేవమ్మ విగ్రహాన్ని ఊరేగించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన నేపథ్యంలో యాదవులు డప్పువాయిద్యాలతో ఉరేగింపుగా విజయ్‌నగర్ కాలనీ నుంచి గంగాదేవమ్మ గుడి ఉరేగించారు. ప్రజలు మంగళహారతులు పాడారు. గుడిలో గణపతి పూజ, అంకురార్పణ, పుణ్యహావాచనం, రక్షాబంధనం, వంటి పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు కాశీ లక్ష్మణశర్మ, వేణుశాస్త్రి, దుర్గాప్రసాద్, యాదవ కులపెద్దలు కన్నెబోయిన అనిల్‌కుమార్, బయ్యం వెంకన్న, దోమల బాలమల్లు, బెల్లి నరేష్, కన్నెబోయిన అంజయ్య, తోడ్సు వీరయ్య, లింగయ్య, బయ్యం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కోలాహలం మధ్య నృసింహుడి కల్యాణం



కల్యాణతంతు నిర్వహిస్తున్న వేదపండితులు

మఠంపల్లి, ఏప్రిల్ 13: మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో స్వామివారి నిత్యకల్యాణాన్ని భక్తుల కోలాహలం మధ్య శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశ్వక్సేనపూజ, పుణ్యహవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాసన అనంతరం స్వామివారికి కల్యాణతంతును అర్చకులు జరిపించారు. .అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, కృష్ణమాచార్యులు, రామాచార్యులు, ఫణిభూషణమంగాచార్యులు, నరసింహామూర్తి, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం



సూర్యాపేటలో టీఎస్‌యూటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న సీహెచ్ రాములు

సూర్యాపేట అర్బన్ / కోదాడ రూరల్, ఏప్రిల్ 13 : ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో జెండాను ఎగురవేసి, మాట్లాడారు. టీఎస్‌యూటీఎఫ్ పోరాట ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెడుతుందన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, కేజీబీవీ మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సోమయ్య, యాకయ్య, అరుణభారతి, వెంకటయ్య, పాపిరెడ్డి, అనిల్‌కుమార్, రమేష్, ఆందం, లాలూ, శ్రీనివాసచారి, ఆనందం, సీనయ్య, శేషాచారి, నర్సయ్య, అంజయ్య, ఆంజనేయులు, రాఘవులు, కృష్ణ, వంశీ, రమేష్ పాల్గొన్నారు. అదేవిధంగా కోదాడలో టీఎస్‌యూటీఎఫ్ జెండాను జిల్లా మాజీ అధ్యక్షుడు పీ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పిల్లలకు విద్యనందిస్తూ బడులను బలోపేతం చేసుకోవాలన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఆడిట్ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, డివిజన్‌లోని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు మాతంగి శ్రీనివాస్, పిచ్చయ్య, మండవ ఉపేందర్, ఆంజనేయులు, బచ్చయ్య, నక్క శ్రీను, మోతీలాల్ బాబు, దస్తగిరి, సీనియర్ నాయకులు కిషోర్, పాండురంగాచారి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాస్, డోర్నీస్, అక్షపతి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

సన్నాహక సమావేశాలు విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్, ఏప్రిల్ 13 : కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంటరీ స్థాయిలో సన్నాహక సమావేశాలు విజయవంతం చేయాలని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి సమావేశాల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ నెల 16న మిర్యాలగూడ టీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో, 18న కోదాడలోని డేగబాబు ఫంక్షన్‌హాల్, 19న సూర్యాపేట రవి ఫంక్షన్‌హాల్, 21న హుజూర్‌నగర్‌లోని మంత్రి నివాసం సమీపంలో, 22న నాగార్జునసాగర్‌లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ సమావేశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 24న నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి నామినేషన్ వేస్తారని తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.

ఇంటికి రాములోరి ముత్యాల తలంబ్రాలు

కోదాడ రూరల్, ఏప్రిల్ 13 : భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో కల్యాణమహోత్సవం సందర్భంగా స్వామి వారి ముత్యాల తలంబ్రాలను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విక్రయించేందుకు ఏర్పాట్లుచేసింది. తలంబ్రాల కోసం రూ.151లను ఈ నెల 18వ తేదీలోపు చెల్లిస్తే టీఎస్ఆర్టీసీ ద్వారా ఇంటికే అందజేస్తామని ఆర్టీసీ ఉద్యోగి రాజశేఖర్ తెలిపారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలగిరి, ఏప్రిల్ 13 : తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధి అనంతారం బిక్కేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసి, ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్ తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

మట్టపల్లి గోశాలకు పశుగ్రాసం అందజేత

నేరేడుచర్ల, ఏప్రిల్ 13 : నేరేడుచర్ల వాసవీ, వనితాక్లబ్ ఆధ్వర్యంలో శనివారం మట్టపల్లిలోని రాజ్యలక్ష్మి గోశాలకు రూ.15వేల విలువైన రెండు ట్రాక్టర్ల పశుగ్రాసం పాటు ఉలవలు, బెల్లం, ఆకుకూరలు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు జూలూరి అశోక్, కొత్త లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

నూతనకల్, ఏప్రిల్ 13 : మండలంలోని మిర్యాల గ్రామంలోని సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించే సీతారామ కల్యాణమహోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే మందుల సామేల్‌కు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, ఆలయ కమిటీ చైర్మన్ రామచంద్రారావు, కాస శంకర్ తదితరులు పాల్గొన్నారు

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మేళ్లచెర్వు, ఏప్రిల్ 13 : దీర్ఘకాలంగా కంపెనీలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ వట్టెపు సైదులు అన్నారు. మండల పరిధిలోని రామాపురం గ్రామంలో రెయిన్ సిమెంట్ ఫ్యాక్టరీ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ రెయిన్‌సిమెంట్ ప్రతినిధి అంజయ్యకు డిమాండ్ నోటీసు అందించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్, శ్రీను, ఇంజముద్దిన్, రామారావు, ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, వైఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గణపవరం ఊరచెరువులో జోరుగా మట్టి తరలింపు

కోదాడ రూరల్, ఏప్రిల్ 13 : మండలంలోని గణపవరం గ్రామంలో ఊరచెరువులో మూడురోజులుగా పెద్దఎత్తున ఎక్స్‌కవేటర్లు, జేసీబీలతో మట్టిని తవ్వి టిప్పర్లతో తరలిస్తున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. మొదటిరోజు తవ్వకాలు ప్రారంభమైన కొద్దిసేపటికే గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు తవ్వకాలను నిలిపివేయించారు. అయినా ఆక్రమణదారులు తిరిగి మట్టిని పెద్దఎత్తున తవ్వి టిప్పర్ల ద్వారా మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఈ విషయంపై గ్రామస్థులు మట్టి వ్యాపారులను అడ్డగించి ప్రశ్నించగా తాము అధికారుల అనుమతి తీసుకునే మట్టి తరలిస్తున్నామన్నారు.

ఈ విషయంపై కోదాడ ఆర్డీవో సూర్యనారాయణను వివరణ కోరగా గణపవరం ఊరచెరువులో మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతి ఇవ్వలేదన్నారు. గ్రామస్థులు తమకు ఫిర్యాదు చేయలేదన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



హుజూర్‌నగర్: అంబేడ్కర్ జయంతిని విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా నాయకులు కోలపూడి యోహాన్, దగ్గుపాటి బాబురావు, ఇట్టిమళ్ల బెంజిమెన్, ఇట్టిమళ్ల శ్రీనివాస్ కోరారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 14న పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. సమావేశంలో కంకణాల పుల్లయ్య,దాసరి పున్నయ్య,రామకృష్ణ, జానకిరాములు, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మఆదర్శ కమిటీ సభ్యులు కలిసి పాఠశాలలను అభివృద్ధి చేయాలని ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో హెచ్‌ఎంలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఎంపికైన 16 పాఠశాలలకు మౌలిక వసతులకు రూ. 25వేలు, మరుగుదొడ్లకు రూ.35వేలు, తాగునీటి సరఫరాకు రూ.లక్ష మంజూరయ్యాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సూర్యాపేటటౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 15న కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన వారు తప్పనిసరిగా హెల్త్‌కార్డు తీసుకురావాలని అవసరమైన వారికి మందులతో పాటు శస్త్రచికిత్సలు చేస్తారన్నారు. పూర్తి వివరాలకు 778045595, 99510205552కి సంప్రదించాలని సూచించారు.

గరిడేపల్లి: విద్యాభివృద్ధికై పఠన సామర్థ్యం పెంచుకోవాలని ఎంఈవో పానుగోతు చత్రునాయక్ అన్నారు. మండలకేంద్రంలోని తుంబాయిగడ్డ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యపై అవగాహన కార్యక్రమం కింద గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మానస, ఉపాధ్యాయులు స్వర్ణలత, రామకృష్ణ, ప్రథమ్ కోఆర్డినేటర్స్ మంగళగిరి సుధాకర్, అనసూర్య, కళమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: సీపీఎం నాయకులు, మాజీ సింగిల్‌విండో డైరక్టర్ ఇందిరాల పాపయ్య ఆశయాలు సాధించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం కోరారు. పాపయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో త్రివేణి, సైదులు, లక్ష్మీ, శీలం శ్రీను, హుస్సేన్, మురళీ పాల్గొన్నారు.

తుంగతుర్తి: ఇటీవల తండ్రిని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావును ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌తో కలిసి కొత్తగూడెం గ్రామంలో పరామర్శించారు. అనురాధ తండ్రి రాపోలు నరసయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్దన్, పెండెం రాంమూర్తి, పోలెపాక రామచంద్రు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్, కాసర్ల గణేష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, ఏప్రిల్ 13 : ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకొని ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని బండరామారం ఐకేపీ సెంటర్ వద్ద బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ హామీలను నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వీరబోయిన రమేష్, మాజీ సర్పంచ్‌లు గడ్డం ఉప్పలయ్య, ఆకారపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలి



గ్రామాల్లో పోలీస్ కవాతులో పాల్గొన్న సీఐ రామకృష్ణారెడ్డి

మునగాల / మునగాల రూరల్, ఏప్రిల్ 13 : గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని, అల్లర్లు సృష్టిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఇండో టిబెటిన్ బార్డర్ పోలీస్(ఐటీబీపీ) ఆధ్వర్యంలో మండలకేంద్రం, తాడ్వాయి, ఆకుపాముల గ్రామాల్లో కవాతు నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ప్రశాంతగా ఎన్నికలు జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా 20మంది ఐటీబీపీ పోలీసులతో కవాతు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రంలో ఎస్ఐ అంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జలియన్‌వాలాబాగ్ అమరులకు కొవ్వొత్తులతో నివాళి



నేరేడుచర్లలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, ఏప్రిల్ 13: జలియన్ వాలాబాగ్‌లో జరిగిన దుర్ఘటనలో అమరులైన స్వాతంత్ర్య సమరయోధులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నేరేడుచర్లలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. 1919లో జరిగిన దుర్ఘటన ఎన్నటికీ మరువలేనిదని పలువురు మాట్లాడారు. నివాళులర్పించిన వారిలో క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు కర్రి సూర్యనారాయణరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్, కొణతం సైదిరెడ్డి, యారవ సురేష్, శంకరాచారి, చిట్యాల శ్రీను, మెట్టు మధు, చందమళ్ల శ్రీను, మలమంటి సత్యనారాయణ తదితరులున్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

హుజూర్‌నగర్, ఏప్రిల్ 13 : గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ కోరారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మిషన్ భగీరథ పథకం నిర్వీర్యం అయిపోయిందన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలేదన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబాకర్ వంటి పథకాలు మంజూరుకావడం లేదన్నారు. సమావేశంలో వెంకటరెడ్డి, ఖాసీం, నర్సింహాచారి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉమ్మడి జిల్లా స్థాయి బాడ్మింటన్ పోటీలు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 13 : పట్టణంలోని గోవిందాపురంలో నాలుగురోజులుగా నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి బాడ్మింటన్ పోటీలు శనివారంతో ముగిశాయి. అంబేడ్కర్ లయన్స్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన పోటీల్లో మొత్తం 35 టీంలు పాల్గొన్నాయి. విజేతలకు నగదుతో పాటు మెమొంటోలను అంబేడ్కర్ జయంతి సందర్భంగా గోవిందాపురంలోని కళావేదిక వద్ద ఈ నెల 14న బహుమతులు అందించనున్నారు. కార్యక్రమంలో పాలడుగు రాజు, ధనుంజయ్, కోటి, భాస్కర్, రాజు, ప్రసాద్, నిర్వాహకులు వేణు, రాజు, బీఎస్ఆర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

నరేంద్రమోదీని ఇంటికి పంపించాలి

నాగారం, ఏప్రిల్ 13 : దేశంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి, నిరంకుశ పాలన అందిస్తున్న నరేంద్రమోదీని ఇంటికి పంపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కడియం కుమార్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. దేశంలో ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సీఐటీయూ మండల కన్వీనర్ గూడుపుడి వెంకటేశ్వర్లు, కండె భిక్షం, దర్శన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.